# మాయమాటలు నమ్మి మోసపోవద్దు

◆ వైస్ ఎంపీపీ వెంకటాచారి



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, అక్టోబర్ 29 : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చోటులేదని, ఆ పార్టీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, పదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు సోమ్లానాయక్, యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్, వర్కింగ్ మండలాధ్యక్షుడు బాలూనాయక్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, కార్మిక విభాగం మండలాధ్యక్షుడు యాదయ్య, ఉపసర్పంచ్ గిరిధర్‌రావు, సింగిల్‌విండో డైరెక్టర్ మంజూనాయక్, ఎంపీటీసీ లింగూనాయక్, నాయకులు యాదగిరిగౌడ్, కృష్ణయ్య, గణేశ్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

# ‘కారు’ను గుర్తుంచుకోవాలి



ఈద్గాన్‌పల్లిలో లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

రాజాపూర్ అక్టోబర్ 29 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తును గుర్తించుకోని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. అదివారం మండలంలోని ఈద్గాన్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే పేదలందరికీ మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ అలీవేలు, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలునాయక్

## గిరిజన ద్రోహి రేవంత్‌రెడ్డి

బాలానగర్, అక్టోబర్ 29 : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లంబాడాల, గిరిజనుల ద్రోహి అని బీఆర్ఎస్ వర్కింగ్ మండలాధ్యక్షుడు బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో గిరిజన నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు రూ.1000, గుడంబా పోయిస్తే ఓట్లు వేస్తారని టీపీసీసీ రేవంత్‌రెడ్డి మాట్లాడడం సబబు కాదని, గిరిజన జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజనుల గుండెల్లో బీఆర్ఎస్ తిష్టవేసుకొని ఉందన్నారు. తండాలు, గిరిజన గూడెలను పంచాయతీలుగా చేసి, గిరిజనులకు రాజకీయ భవిష్యత్ కల్పించిన మహానాయకుడు సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనులకు సముచిత గౌరవం దక్కిందన్నారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్, నాయకులు రతన్‌నాయక్, రవీందర్‌నాయక్, శ్రీనునాయక్, గోపాల్‌నాయక్, కుర్వ శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్ ఉన్నారు.

## అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

బాలానగర్, అక్టోబర్ 29 : ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంతోపాటు వీరన్నపల్లి, ఉడిత్యాల, మోతిఘణపూర్‌లో ఆదివారం సహస్ర సీమాబల్(ఎస్ఎస్‌బీ) బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందుకోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామని తెలిపారు. ప్రజల్లో ఆభద్రతా భావం ఉండకుండా, మీకు మేమున్నామని భరోసా కల్పించడం కోసం కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

# ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



మున్ననూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

మిడ్జిల్, అక్టోబర్ 29 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖబాలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుధాబాల్ రెడ్డి, శ్రీనివాసులు గుప్తా, శ్యాంసుందర్ రెడ్డి, బాలు, సత్యంగుప్తా, శ్రీనివాస్‌గౌడ్, జైపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, నిరంజన్, బద్రయ్య, శివప్రసాద్, వెంకట్, బంగారు, గోపాల్, జగన్‌గౌడ్ ఉన్నారు.

# ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు

◆ బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి ◆ వాడవాడలో బీఆర్ఎస్ ప్రచారం



11వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్ల టౌన్, అక్టోబర్ 29 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నదని, బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధికి సాధ్యపడుతుందని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికెళ్లి ప్రచారాన్ని చేపడుతున్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేపట్టిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఆదివా రం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచా రం చేపట్టారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జడ్చర్ల ఎమ్మెల్యేగా మరోసారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి ఓటు వేసి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి సహకరించాలి



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాతలు

రాజాపూర్, అక్టోబర్ 29 : దేవాలయ నిర్మాణానికి దాతలు సహకరించి విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పుల్లారెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగయ్య కూతురు శమంత శ్రీనివాస్ రూ.51వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణాగౌడ్, యాదగిరి, శ్రీను, నర్సింహులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

నవాబ్‌పేట, అక్టోబర్ 29 : మండలంలోని రుద్రారం గ్రామ శివారులో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో కారుకొండ గ్రామానికి చెందిన రాములుకు తీవ్రగాయాలయ్యాయి. రాములు తన ద్విచక్రవాహనంపై నవాబ్‌పేట నుంచి కారుకొండకు వెళ్తుండగా జిల్లా కేంద్రం నుంచి నవాబ్‌పేట వైపు వస్తున్న ఆటో ఎదురుగా వచ్చి రుద్రారం గ్రామ శివారులో ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో జిల్లా దవాఖానకు తరలించారు.

# పది గ్రాముల బంగారం విరాళ ం అందజేత



ఆలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్యకు బంగారాన్ని అందజేస్తున్న భక్తుడు

నవాబ్‌పేట, అక్టోబర్ 29 : మండలంలోని ఫతేపూర్ మైసమ్మ ఆలయానికి జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర కాలనీకి చెందిన సర్వోత్తమ్ కుమార్ ఆదివారం దేవాలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ పాశం కృష్ణయ్య సమక్షంలో 10 గ్రాముల బంగారాన్ని అమ్మవారి దేవాలయానికి సమర్పించారు. అమ్మవారిపై భక్తితో బంగారాన్ని విరాళంగా అందజేసినట్లు సర్వోత్తమ్ కుటుంబ సభ్యు లు తెలిపారు. సర్వోత్తమ్ కుటుంబాన్ని ఆలయ పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాధవులు, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల బాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

జడ్చర్లటౌన్, అక్టోబర్ 29 : జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17 బాల బాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికలు బాదేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 225 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్‌బాబు, సహాయ కార్యదర్శి వేణుగోపాల్, సెలక్షన్ కమిటీ కన్వీనర్ వడ్డెన్న, జడ్చర్ల ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణయ్య, శ్రీనివాసులు, మొయిన్, భానుకిరణ్, రామకృష్ణ, నికేశ్, వాజిద్, పీఈటీలు, క్రీడాకారులు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి టెండర్లు వేయాలి

◆ రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

◆ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య

నవాబ్‌పేట, అక్టోబర్ 29 : మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లలో సమయానికి టెండర్లు వేసి తూకం చేసేలా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య సూచించారు. మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ఆదివారం వ్యాపారులు, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి రోజూ మధ్యాహ్నం లోగా టెండర్లు పూర్తి చేయాలని కోరారు. మార్కెట్‌కు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా మార్కెట్ యార్డులోనే ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డులోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రమేశ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు రవికుమార్, శశికుమార్, నర్సింహులు, వ్యాపారులు కృష్ణయ్య, ప్రేమ్‌సుధాకర్, బచ్చు బాలరాజు, రఘు, భాస్కర్ పాల్గొన్నారు.